

తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# 'ధాన్యం గణపతి' గా
## దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ గణపతి..

అంబాజీపేట, సెప్టెంబరు 07, ప్రభాతవార్త : గణపతి నవరాత్రులను పురస్కరించుకుని అంబాజీపేట తహశీల్దారు కార్యాలయం వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారు. ధాన్యం గణపతిగా భక్తులకు బుధవారం దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు మర్ల వెంకట శ్రీనివాస శర్మ శ్రీలక్ష్మీ గణపతి స్వామివారిని ధాన్యం గణపతిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలో ఉన్న గణపతి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అన్న సమారాధనలు, లడ్డు వేలంపాటలు జరిగాయి.




# విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్రంలో పటిష్టంగా అమలుపరచాలి



రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త: ఏలూరు జిల్లా ఏలూరు నగరంలో పాత బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ దళిత దళిత సేన నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవి ప్రకాష్ మాట్లాడారు. గ్రామంలో విద్య హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యా హక్కు చట్ట ప్రకారం నాలుగవ అధ్యాయం సెక్షన్ 12(1) శ్రీ ప్రకారం 100 శాతం సీట్లలో 25 శాతం సీట్లు బడుగు బలహీన నిరుపేద విద్యార్థులకు, హెచ్ఐవి రోగులకు, పిల్లలకు, వికలాంగులకు, ఇవ్వాల్సి ఉందన్నారు. 2022 -23 విద్యాసంవత్సరానికి గాను ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసినట్లయితే ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీల మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులు సుమారు 70, 80 వేలమంది విద్యార్థులకు ఉచిత విద్య అందుతుందని పేర్కొన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యా హక్కు చట్టాన్ని ప్రాథమిక విద్యలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో అమలు చేసే విధంగా ప పటిష్టమైన చర్యలు తీసుకోవడానికి రాష్ట్రంలో అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ (గాజులు బాజీ), తూర్పుగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు వేర్లగడ్డ బ్రహ్మయ్య, ఏలూరు నగర దళిత సేన ఇన్చార్జి గుంటూరు నవీన్ కుమార్, నల్లజర్ల మండల దళిత సేన అధ్యక్షులు కలిదిండి శ్రీను, మరియు దళిత సేన కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయం లో పూర్ణాహుతి తో పరిపూర్ణమైన పవిత్రోత్సవాలు




సఖినేటిపల్లి సెప్టెంబరు 7 ప్రభాత వార్త: అంతర్వేది లో వేంచేసియున్న స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలు నేడు పూర్ణాహుతి తో ముగిసిసాయి. ఆలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం తో ప్రారంభమైనవి, అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను పురాతన కళ్యాణ మంటపం లో ఆశీనులు చేసి పంచామృతాలతో, పంచసూక్తాలతో వేద మంత్రోచ్చారణ మద్య స్వామి వారి అభిషేకం , స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి అష్టోత్తరం నామార్చన మొదలగు విశేష పూజలు మహా శాంతి హోమం,ధాతాది మూల హోమంనిత్య హోమం, పాలికలకు నివేదన, బాలభోగం, విశేషస్నపనం, చక్రపొంగలి నివేదన, శాత్తుమొఱ, తీర్థగోష్ఠి పారవమాత్మీకం, ధాతాదులు, నిత్యహోమం, పూర్ణాహుతి, నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి పల్లకీ సేవ,కుంభం సన్నిధికి వేంచేపు, పవిత్రములు తీయుట, సాయంకాల అర్చన, విశేష అర్చన, కుంభ జలంతో స్వామివారికి ఆవాహన, అంకురముల తో స్వామివారికి అర్చన, చక్రపొంగలి నివేదన, సేవాకాలం, శాత్తుమొఱ, తీర్థగోష్ఠి. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ %డ% ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహదూర్, ఏ సి వి. సత్యనారాయణ లు పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సర్పంచ్ గిరిజన శాఖామంత్రికి ఆర్జీ



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త : అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీలో 8 సం,, లుగా త్రాగునీరు, రహదారుల సమస్యలు పరిష్కారం కావడం లేదని సర్పంచ్ ఆగూరి. సుబ్బలక్ష్మి అమరావతిలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు రాజన్నదొర ను బుధవారం కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గింజర్తి, తంటికొండ, డి.మల్లవరం,వట్టిగడ్డ, వీధి రోడ్లు పాడైనాయని, 5 ప్రాంతాల్లో సి.సి రోడ్లు, గింజర్తి, డి.మల్లవరం, తంటికొండలో త్రాగునీటి పథకాలు పాడై, పైపులైన్లు లీకేజీ తో త్రాగునీరు సమస్య ఉందని ఆర్జీలో పేర్కొన్నారు. కింద్ర ఆర్.అండ్.బి రోడ్డు నుండి డి.మల్లవరంకు రోడ్డు, వట్టిగడ్డ ఆర్.అండ్.బి రోడ్డు నుండి ఎర్రంపాడుకు బి.టి రోడ్డు అవసరమని ఆర్జీలో వివరించారు. అధికారులు చాలా సార్లు ఆర్జీలను ఇవ్వడం జరిగిందని మంత్రికి వివరించామని సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుబ్బలక్ష్మి, వెంకటరమణ పాల్గొన్నారు.

# ఆటో పై నేలకొరిగిన బారివృక్షం



మోతుగూడెం ప్రభాతవార్త సెప్టెంబరు:7 అల్పపీడన ద్రోణి ప్రభావం అల్లూరి సితారామారాజు జిల్లా ఒడిస్సా ఆంధ్ర సరిహద్దులో నెలకొంది.బుధవారం సాయంత్రం మోతుగూడెం లో ఒక్కసారిగా వాతావరణం లొ మార్పులు నెలకొన్నాయి. దాంతో ఈదురు గాలులతో పాటు ఉరుములు మెరుపులు తోడై సుమారు గంటపాటు ఎడతెరిపి లేకుండా భారి వర్షం కుర్షింది.ఆ సమయంలో మోతుగూడెం సమీపాన వున్న ఇంతూలూరువాగు గ్రామాం నుండి మోతుగూడెం నకు వస్తున్న ఆటో పోరుబాయి జంక్షన్ వద్దకు వచ్చే సరికి ఊహించని పరిణామం తో బారి వృక్షం ఒక్కసారిగా ఆటో పై పడింది.ఆటో డ్రైవర్ వంతల విష్ణు తలకు బలమైన తివ్రా గాయాలైనవి. విషయం తెలుసుకున్న స్దానికులు పోలీసుల సహాయాంతో క్షతగాత్రుడిని మోతుగూడెం భవ్య హెల్త్ కేర్ ఆసుపత్రి కి తరలించాకొచ్చారు. ప్రాదమిక వైద్యం అందించారు. మెరుగైన వైద్యంకోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

# కేంద్రీయ విద్యాలయం లో జరిగిన సంఘటనపై కలెక్టర్ వివరణ...
## -భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు



కాకినాడ రూరల్, సెప్టెంబర్ 7(ప్రభాతవార్త): కాకినాడ రూరల్ మండలం వలసపాకల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనకు సంబంధించి కలెక్టర్ కృత్తికా శుక్లా వివరణ ఇచ్చారు. విష వాయువుల లీకేజీ కారణం కాదని.పరిసర ప్రాంతాల నుంచి ఎలాంటి వాయువులు, ఉద్గారాలు విడుదలైనట్లు నిర్ధారణ కాలేదని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు గాలి నాణ్యత ప్రమాణాల విశ్లేషణ అనంతరం డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ అందించిన నివేదికల ప్రకారం చూస్తే ఎలాంటి విష వాయువులు విడుదల కాలేదని తెలిపారు. కాలుష్య ఉ ద్గారాలు కూడా కారణం కాదని వెల్లడించారు. కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల చిన్నారులు అస్వస్థతకు గురైనట్లు వస్తున్న వార్తల్లోనూ నిజం లేదన్నారు. రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపడం జరిగిందని.. వాటి నివేదికలు వచ్చిన వెంటనే విశ్లేషించిన మీదట కారణాలు తెలుస్తాయని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. పరిశ్రమలలో అమలవుతున్న భద్రతా ప్రమాణాలను జిల్లా పరిశ్రమల భద్రతా కమిటీ రానున్న 90 రోజుల్లో తనిఖీ పూర్తిచేసి నివేదిక అందించాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం అమరావతి నుంచి పరిశ్రమల భద్రతపై రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, రాష్ట్రస్థాయి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి భద్రతా ప్రమాణాలపై అనుసరించవలసిన విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా.. పరిశ్రమలు, పొల్యూషన్, కార్మిక, ఫ్యాక్టరీస్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సంభవించిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ నేతృత్వంలో జిల్లాలోని అన్ని పారిశ్రామిక యూనిట్లలో సేఫ్టీ ఆడిట్, తనిఖీలు చేపట్టేందుకు పరిశ్రమలు, కార్మిక, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక శాఖ అధికారులు సభ్యులుగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, చెక్ లిస్ట్ ఉన్న నిబంధనలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రత్యేక కమిటీ శాఖల అధికారులందరూ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి.రాధాకృష్ణ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ జి.లక్ష్మీనరసయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎన్.అశోక్, పరిశ్రమల శాఖ ఏడీ కె.కృష్ణార్జున రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎన్.సురేంద్ర ఆనంద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో 1.78 లక్షల ఓటర్ల కార్డులు ఆధార్ కు అనుసంధానం
## జిల్లా జాయింట్ కలెక్టర్ జే.శివ శ్రీనివాసు.



రాజవొమ్మంగి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 7 లక్షల 14 వేల 928 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1 లక్షా 78 వేల 928 మంది ఓటర్ల కార్డులకు ఆధార్ అనుసంధానం పూర్తి అయ్యిందని జిల్లా జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు తెలిపారు. బుధవారం తహశీల్దారు కార్యాలయానికి వచ్చిన ఆయన ఎంపీడీఓ, తహశీల్దారు, మండల వ్యవసాయాధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ,ఎంపిపి గోము వెంకటలక్ష్మి, మండల కో - ఆప్షన్ సభ్యులు అడపా. కామేశ్వరరావులు జాయింట్ కలెక్టర్ కు ఆర్జీని ఇచ్చారు. చేయూత పథకంలో అర్హులైన వాల్మీకులు ఉన్నారని, వారికి గతంలో సెల్ఫ్ అఫిడవిట్ తో పథక లబ్ధి పొందటం జరిగిందని అదే విధముగా సహకరించాలని కోరారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 78 వేల 654 ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. వాటిలో 1 లక్షా 36 వేల 82 ఎకరాల్లో సాగు చేస్తున్న పంటలకు ఈ క్రాప్ నమోదు జరిగిందన్నారు. ఈ క్రాప్ నమోదులో రెవెన్యూ, వ్యవసాయ శాఖ, విలేజ్ సర్వేయర్లు ఒక టీమ్ గా నమోదు ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఈ క్రాప్ నమోదుపై సోషల్ ఆడిట్ లో భాగంగా గ్రామ సభ ఉంటుందన్నారు.వెబ్ ల్యాండ్ లో ఉన్న భూమి వివరాలు అడంగుల్లోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచార్యులు, డిప్యూటీ తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీఓ బాపన్నదొర, మండల వ్యవసాయాధికారి రమేష్ నాయుడు, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ సచిన్ వి.ఆర్.ఓ లు పాల్గొన్నారు. రాజవొమ్మంగిలో పెట్రోల్ బంకు ఉన్నా బయట పెట్రోల్ అమ్ముతున్నారని బంక్ యజమాని జాయింట్ కలెక్టర్ కు పిర్యాదు చేసారు. బయట పెట్రోల్ అమ్మితే సీజ్ చేయమని తహసీల్దార్ ను ఆదేశించారు.

# చాతుర్మాస్య దీక్షలో"దేవుని స్వరం" గ్రంధావిష్కరణ....
## -ముఖ్య అతిథులుగా హైకోర్టు జస్టిస్ సోమయాజులు, కలెక్టర్ కృతిక శుక్లా దంపతులు



కాకినాడ రూరల్ సెప్టెంబర్ 7(ప్రభాతవార్త): తిమ్మాపురం గ్రామీణంలో శ్రీమతి ఆకోండి లక్ష్మీ స్మారక గోశాల ప్రాంగణంలో కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారి 39 వ చాతుర్మాస్య దీక్ష నేటితో 57 రోజులు పూర్తి చేసుకుంది. దీక్ష శనివారంతో పరిసమాప్తం కానున్న సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని మహా త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వరుని యోగ లింగ నిత్య త్రికాల పూజలు విశేషంగా నిర్వహించారు.కంచి కామకోటి 68వ పిఠాదిపతి నడిచే దేవుడు శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరేంద్ర స్వామి వారి అనుగ్రహ భాషణల ఆంధ్ర అనువాదం 'దేవుని స్వరం' గ్రంధా విష్కరణ సభకు ముఖ్య అతిథులుగా హైకోర్టు చీఫ్ జస్టిస్ సోమయాజులు.జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల దంపతులు. హాజరయ్యా రు. దేవుని స్వరం పుస్తకాలను స్వామి చిత్రపటాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో భగవాన్ నామ స్మరణతో భారీ ఊరేగింపుతో వసంత మండపానికి తీసుకువచ్చారు.స్వామి వారి చేతుల మీదుగా ఈ గ్రంథం ఆవిష్కరణ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు, చైతన్య రాజు, తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ చాగంటి సత్సంగ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అమలాపురం ఆర్టీసీలో హెవీ డ్రైవింగ్ శిక్షణ



అమలాపురం రూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : హెవీ డ్రైవింగ్ శిక్షణ లో భాగంగా అమలాపురం ఆర్టీసీ డిపో హెవీ డ్రైవింగ్ శిక్షణ స్కూల్ లో డిపో మేనేజర్ సిహెచ్.ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం 5వ భ్యాచ్ లో 16 మంది అభ్యర్థులకు 32 రోజులు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె. ఆర్. రవి కుమార్ విచ్చేశారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్ ), మెకానికల్ సూపర్వై జర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్ కాదు ఓపిఎస్ కావాలి... ఎంఎల్సీ ఐవి



అమలాపురం, సెప్టెంబరు7, ప్రభాతవార్త : ఉపాధ్యాయ దినోత్సవ సందేశంగా ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ విషయం చిత్తశుద్ధితో పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని, అడక్కుండానే 62 ఏళ్లు పెంచామని, విద్యారంగ సంస్కరణలు చేస్తున్నామని, ఉపాధ్యాయులను మీడియా ప్రేరేపిస్తుందని మాట్లాడారని ఎంఎల్సీ యిళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి) అన్నారు. ఉద్యోగుల సిపిఎస్ రద్దు పరిష్కరించడం అంటే జిపిఎస్ తీసుకురావడం చిత్తశుద్ధితో చేసే పరిష్కారం కాదని, రాజస్థాన్, చత్తీస్ఘడ్, జార?ండ్ రాష్ట్రాలు చేసిన పద్ధతిలో పాత పెన్షన్ లోనికి రావడమే చిత్తశుద్ధితో చేసే పరిష్కారం అవుతుందని, ఇచ్చిన హామీకి కట్టుబడడం అవుతుందని, ఎమ్మెల్సీ ఐ.వి పేర్కొన్నారు. ఆర్థికశాఖ,క్యాబినెట్ సమావేశాలలో ఓ పి ఎస్ అమలు మాట నిలబెట్టుకునే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బోధనా సమయాన్ని హరించే యాప్ ల భారం తొలగించాలని, ఉపాధ్యాయులు మూడేళ్లుగా పోరాడుతుంటే ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అడక్కుండానే 62 ఏళ్ల పదవీవిరమణ వయస్సు పెంపు అనేది ప్రభుత్వంపై పెన్షనరీ బెనిఫిట్స్ ఆర్థిక భారం రెండేళ్లు వాయిదా వేసే తమ రాజకీయ ప్రయోజనం కోసమే తీసుకున్న నిర్ణయమే తప్ప ఉద్యోగుల కోసం చేసింది కాదన్నారు. ఉద్యోగుల సిపిఎస్ రద్దు కోసం చేసే పోరాటాలు, తిరోగమన పి.ఆర్.సికి వ్యతిరేకంగా చేసే పోరాటాలు మీడియా ప్రేరేపిత పోరాటాలుగా ముఖ్యమంత్రి చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. పిఆర్సి లో జరిగిన నష్టం, మోసం, సిపిఎస్ పై మాట తప్పడం, యాప్ ల విషయంలో రోజువారి ఇబ్బందులు ఇవన్నీ ఉపాధ్యాయుల ఉద్యోగుల సహజమైన స్పందన, ఆక్రోశంతోనే ఉద్యమాలు చేశారన్నారు. ఉపాధ్యాయుల, సంఘాల పోరాటాలకు మీడియా ప్రేరణ అవసరం లేదని ఎంఎల్సీ ఐవి చెప్పారు. ప్రభుత్వ విధానాలే ఉద్యోగుల తీవ్ర అసంతృప్తికి భారీ సమీకరణకు కారణమని ముఖ్యమంత్రి గుర్తించుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించడం మానేసి లా అండ్ ఆర్డర్ తో ఉద్యమాలను అణచివేసే విధానాలు విరమించుకోవాలన్నారు.

# నిరసనలుకాదు రాజీనామాలు చేసి పోరాటానికి కలిసి రండి - సిపిఎం




వి. ఆర్. పురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వ ఆసుపత్రులకు సరైన మందులే సరఫరా చేయలేకపోతున్నందుకు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, ఆ పార్టీ నాయకులు చింతూరు ఐటిడిఎ ఎదుట నిరసన తెలపటాన్ని స్వాగతిస్తున్నామని, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యాదర్శి బొప్పిన కిరణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లిలోని సిపిఎం కార్యాలయంలో, ఆ పార్టీ మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు అధ్యక్షతన పార్టీ జిల్లా కమిటి సభ్యుల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా కార్యాదర్శి కిరణ్ చింతూరు ఐటిడిఎ ఎదుట అదికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు నిరసన తెలిపిన అంశంపై మాట్లాడారు. నిరసనలు తెలపటం కాదని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, తమ తమ పదవులకు రాజీనామాలు చేసి, సిపిఎం చేసే పోరాటాల్లో కలిసిరండని ఆయన సూచించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రమత్తు వీడి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యసర మందులు సమకూర్చి, ఖాళీగా ఉన్న పోస్టుల్లో వైద్యధికారులు, వైద్య సిబ్బందిని భర్తిచేసి, మన్యంలో సకాలంలో సరైన వైద్యం అందక మరణిస్తున్న, అమాయక ప్రజల మరణాలను ఆపాలని బొప్పిన కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు, జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, పల్లపు వెంకట్, ఐ వి, మాదవరావు, మండల నాయకులు గూటాల శ్రీనివాస్ రావు, పంకు సత్తిబాబు, కమ్మచిచ్చు సత్తిబాబు తదితరులు పాల్గోన్నారు.

# నాసేనకోసం క్రౌడ్ ఫండింగ్



అమలాపురం, సెప్టెంబరు7,ప్రభాతవార్త : నా సేన కోసం నా వంతు అనే కార్యక్రమంలో భాగంగా క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆదేశాల మేరకు అమలాపురం 7వ వార్డు లో సామూహికంగా జన సైనికులు తమ తమ మొబైల్ నుంచి పార్టీ సూచించిన నెంబరుకు ఫోన్ పే చేయడం జరిగింది. అదేవిధంగా ఆ వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి పార్టీకి సహకరించాలని దీన్ని నిర్మాణాత్మకంగా నడిపించడానికి నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కౌన్సిలర్లు గండి దేవి హారిక స్వామి, గొల్లకోటి విజయ లక్ష్మి వాసు గ, నల్లా వరలక్ష్మి , దంగేటి శ్రీహరి ,తిక్కిరెడ్డి రాంబాబు , బసవ కృష్ణ , నల్లా శ్రీను , తిక్కిరెడ్డి రాజా , ఆకుల రమేష్, మారెళ్ళ షన్ను, బోనం శ్రీను, కూన సోమేష్, కామిశెట్టి దిలీప్, గారపాటి సాయి, నామన శ్రీధర్, మారెళ్ళ వెంకటేష్, నామన ప్రసాద్, తిక్క సాయి, బోనం స్వామ, పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.
వార్డు వార్డు లో 'నా సేన కోసం నా వంతు క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమం ఉత్సాహంగా జనసైనికులు.

**తొమ్మిదో వార్డు లో**

అమలాపురం పట్టణం తొమ్మిదో వార్థులో నాసేనకోసం నావంతు కార్యక్రమం జనసేన నాయకులు నల్లా చిన్ని ఆధ్వర్యంలో జరిగింది. ఆ వార్డు కౌన్సిలర్ శ్రీమతి గొల్లకోటి విజయలక్ష్మి వాసు సమక్షంలో పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు పార్టీకి తమ వంతు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్రియాశీలక నాయకులు నల్లా శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, కౌన్సిలర్ పడాల శ్రీదేవి, రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, డాక్టర్ సెల్ నాగ మానస, కారెం వెంకట్రావు, బండారు వెంకన్న బాబు, తిక్కా సరస్వతి, కుమార్, వాకపల్లి వేంకటేశ్వర రావు, పోలిశెట్టి కన్నా, గంగాబత్తుల కిషోర్, జంగా లోవరాజు, నల్లా వేంకటేశ్వర రావు, నంద్యాల ఈశ్వర రావు, కల్వకొలను రమణ మూర్తి, తిక్కిరెడ్డి ఆది నారాయణ, కొరసాల కోటేశ్వర రావు, సలాధి సత్య నారాయణ, సలాది రాముడు, సలాది నారాయణరావు, తిలక్ (బట్టల షాప్), నల్లా తాతాజీ, నల్లా కళ్యాణ్, నల్లా మణికంఠ, భేరి సూర్య కుమారి, బ్రహ్మం మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# బాలసత్య గణపతి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం



అన్నవరం సెప్టెంబరు7 (ప్రభాతవార్త): కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో మెయిన్ రోడ్డు కొల్లు వారి వీధిలో వినాయకుని నవరాత్రుల సందర్భంగా బాలసత్య గణపతి యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా భారీ అన్నదానం నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు, ఇచ్చిన విరాళాలతో సుమారు 2000 మందికి ఘనంగా అన్నదానం నిర్వహించారు. వచ్చిన భక్తులకు గ్రామస్తులకు బాల సత్య గణపతి యూత్ కమిటీ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు..

# 75 వ వసంతంలోకి బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి



గొల్లప్రోలు, సెప్టెంబర్7(ప్రభాతవార్త) : గొల్లప్రోలు పట్టణం లో గల బ్యాంక్ ఆఫ్ ఇండియా 74 వసంతాలు పూర్తి చేసుకుని 75 వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా బ్యాంకు మేనేజరు బ్యాంకు సిబ్బంది కలిసి వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ గొల్లప్రోలు పట్టణంలో మొట్ట మొదటిసారిగా స్థాపించిన బ్యాంక్ ఇదేనని ఇన్నేళ్ళుగా బ్రాంచ్ ను దిగ్విజయంగా నడపంలో సహకరించిన గొల్లప్రోలు తదితర గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. 75 వ ఏట అడుగుపెడుతన్న సమయంలో ఈ బ్యాంక్ మేనేజర్ గా ఉండడం ఎంతో ఆనందం కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఖతాదారుల సమక్షంలో కేకు కట్ చేసి వేడుక జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులూ వైసీపి జిల్లా కార్యదర్శి మొగిలి అయ్యారావు,మొగిలి శివ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు సన్మానం



గొల్లప్రోలు, సెప్టెంబర్7(ప్రభాతవార్త) : సమాజ ప్రగతిలో పాత్రికేయుల పాత్ర ప్రశంసనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కుసుమంచి పాపారావు పేర్కొన్నారు. వాసవిక్లబ్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం గొల్లప్రోలు వాసవీక్లబ్ సభ్యులు పాత్రికేయులను సన్మానించారు. స్థానిక పెద్దవీధిలో గల కార్యాలయంలో గోనెల రాంబాబు(ప్రజాశక్తి),కసిరెడ్డి రాంబాబు(సూర్య),మొగిలి శివప్రసాద్,(శ్రీచక్ర)లను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ వాస్తవాలను వెలికి తీసి ప్రజలను చైతన్య పరచవలిసిన బాధ్యత పాత్రికేయులదన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ గ్రంధి లచ్చన్న,సెక్రటరీ దంగేటి రామక్రృష్ణ,సభ్యులు దరిశిపూడి సురేష్, గ్రంధి జానకిబాబు,దంగేటి నాగబాబు, కేదారశెట్టి చలపతి తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసిత కాలనీలలో పర్యటించిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు




దేవీపట్నం సెప్టెంబర్ 08(ప్రభాతవార్త): రంపచోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు బుధవారం నాడు దేవీపట్నం మండల అధ్యక్షులు మారిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దేవీపట్నం పంచాయతీ సర్పంచ్ కుంజం రాజమణి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దభింపల్లి ఆర్ & ఆర్ కాలనీ పెనికేలపాడు గ్రామంలో పర్యటించి నిర్వసితులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వలభనేని చందు,రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బొర్రా నరేష్ ,అరకు అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడిసుల రంజిత్ కుమార్,ఎటపాక మండల తెలుగు యువత అధ్యక్షులు విష్ణుగిరి రవితేజ, రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజేషన్ సెక్రటరీ మాగపు బాబు రావు, అరకు పార్లమెంట్ బీసీసెల్ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరావు, అరకు పార్లమెంట్ ఎస్సి సెల్ కార్యదర్శి పెనుమాక రత్నం, నియోజకవర్గ రైతు అధికారిక ప్రతినిధి దాకారపు సత్యనారాయణ, మండల తెలుగు యువత అధ్యక్షులు హరిబాబు, ఐ టి డి పి మద్దేటి అంజిరెడ్డి, యువ నాయకుడు కర్రీ రాజీవ్, చంద్రా పాపా, నర్సింగ్ నాగరాజు, నేసిక సత్యవతి , కారం పోచమ్మ , నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తేవాలి



కోరుకొండ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారుఎవరికైనా అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని వైఎస్సార్సీపి జిల్లా యువజన నాయకులు జక్కంపూడి గణేష్ అన్నారు. కోరుకొండ మండలం నరసాపురం గ్రామంలో బుధవారం సర్పంచ్ కడియాల పాపారావు, సహకార బ్యాంక్ చైర్మన్ మారిశెట్టి తేజోనాయుడు, గ్రామ నాయకులు చొంగా శివయ్య, రామకృష్ణల ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి ప్రధాన నాయకులుగా జక్కంపూడి గణేష్ పాల్గొని మూడవరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత మూడు సంవత్సరాల్లో అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన వారికి అందుతున్నాయా లేదా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి జగన్మోహన్ రెడ్డి తండ్రి పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా ప్రతి గ్రామంలో కావలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని దానిలో భాగంగానే నరసాపురం గ్రామానికి ఐదు కోట్ల రూపాయులు వెచ్చించి వలు అభివృద్ధి కార్యక్రమాలుచేవట్టారన్నారు. గడవగడవకు తిరిగే క్రమంలోగ్రామంలోపలువురు మహిళలు జక్కంపూడి గణేష్ కు హారతులు పట్టారు. వృద్ధులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, రాజానగరం జడ్పిటిసి సభ్యులు పెద్ద వెంకన్న, సర్పంచ్ కడియాల పాపారావు, సొసైటీ చైర్మన్ మారిశెట్టి తేజోనాయుడు, నాయకులు చొంగా శివయ్య, చొంగా రామకృష్ణ, ఉల్లి గన, కొండపల్లి దుర్గారావు, సచివాలయ సిబ్బంది,ఆశా వర్కర్లు,వాలంటీర్స్, పాల్గొన్నారు.

# కర్షకులకు ఆదర్శం బలరాముడు..



అంబాజీపేట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త : కర్షకులుకు ఆదర్శం బలరాముడేనని అమలాపురం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్.మల్లికార్జునరావు,బీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాల జమ్మీలు అన్నారు. మాచవరం శివారు పోతాయిలంక బీకేఎస్ కార్యాలయం వద్ద బలరామ జయంతి వేడుకలను బీకేఎస్ నాయకులు, రైతులు బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కళ్యాణ్ శర్మ ఆధ్వర్యంలో ముత్యాల సత్యనారాయణ, సత్యవతి దంపతులచే బలరాముని విగ్రహం వద్ద హలపూజ, గోపూజ, బలరామ పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరామ జయంతి వేడుకలను జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మట్టపర్తి భాస్కరరావు, ముత్యాల బాబురావు, మట్టపర్తి గోపాలకృష్ణ, నెల్లి పాపారావు, నందేపు ఏసుబాబు, మట్టపర్తి ఏడుకొండలు, ముత్యాల వెంకట స్వామి నాయుడు, మానే వెంకటేశ్వరరావు, రావేప్ విద్యార్థులు, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



మామిడికుదురు. సెప్టెంబర్07 ప్రభాతవార్త. మండల కేంద్రమైన మామిడికుదురు గ్రామంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆధ్వర్యంలో పాసర్లపూడి కైకాలపేటలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు బుధవారం పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు,చాక్లెట్లను పంపిణీ చేశారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా117వ.ఫౌండేషన్ రోజును పురస్కరించుకుని పంపిణీ చేసినట్లు బ్రాంచ్ మేనేజర్ ఎం.వెంకటేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ రమణ, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు ప్రసాద వితరణ చేసిన మణికంఠ స్వీట్స్



అయినవిల్లి, సెప్టెంబర్ 7 ( ప్రభాత వార్త ) : గణపతి నవరాత్రుల పర్వదినం సందర్భంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ముక్తేశ్వరానికి చెందిన మణికంఠ స్వీట్స్ అధినేత వాసంశెట్టి వెంకటేశ్వరరావు సమకూర్చిన సుమారు 3వేల అన్నమయ్య లడ్డూలను ఆలయ చైర్మన్ నంబూరి వెంకట రమణరాజు అర్చకులు సమక్షములో బుధవారం భక్తులకు ఆలయ సన్నిధిలో ప్రసాద వితరణ చేసారు.

# గ్రామదేవతల ఆలయాలకు ఆర్థిక సహాయం



యు. కొత్తపల్లి ప్రభాతవార్త: మండలంలో ఉన్న గ్రామ దేవతల ఆలయాల నిర్మాణాలకు తన వంతు ఆర్థిక సహాయం తప్పకుండా అందిస్తానని హైదరాబాద్ కు చెందిన పారిశ్రామికవేత్త అఖిల్ బుధవారం తెలిపారు. అమీనాబాద్ లో ఉన్న పోలేరమ్మ ఆలయాన్ని ఆయన సందర్శించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తారని ఆయన గ్రామ పెద్దలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆలయం వద్ద సుమారు 2000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమానికి అయ్యే ఖర్చును మొత్తం ఆయన అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గతంలో మూలపేట లో ఉన్న పందులమ్మ ఆలయ నిర్మాణం నికి అయ్యే ఖర్చు మొత్తం అందిస్తున్నానని తెలిపారు. మండలంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాల అభివృద్ధి విషయంపై తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా సహకరిస్తారని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఆలయాలకే కాకుండా చర్చిలు, మసీదులు వాటికి కూడా సహకారం అందిస్తానని తెలిపారు తను సంపాదించుకున్న దాంట్లో కొద్దిపాటి సొమ్మును ఆలయాల అభివృద్ధికి ఖర్చు చెయ్యడం ఎంతో ఆనందకరమైన విషయమని అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ( చిన్న బాబు ) అన్నారు అనంతరం గ్రామ పెద్దలు ఆయనకి సాలువ, పూలదండలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నక్క తాతారావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి.. సర్పంచి రామలింగరాజు..

అంబాజీపేట, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, ఆహార నియమాలు పాటిస్తూ, నిద్రకు సరియైన సమయం కేటాయించుకోవాలని సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు)సూచించారు. తొండవరం సచివాలయం వద్ద రిలయిన్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని సర్పంచ్ దొరబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. అనంతరం హోమియో వైద్యులు డెంగ్యూ, వైరల్ జ్వరాలకు, ఇతర వ్యాధులకు హోమియో




మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ నాగేశ్వరరావు, స్థానికులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండల అధికారుల పనితీరుపై నిరసనగా ఎంపీపీ నేలపై బైఠాయింపు

రౌతులపూడి, సెప్టెంబర్ 7 ( ప్రభాతవార్త ): రోజులుపూడి మండలం అధికారుల పనితీరుపై నిరసనగా ఎంపీపీ గంటి మల్ల రాజ్యలక్ష్మి సమావేశపు హాలులో నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. బుధవారం ఆమె అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని ఎం డి ఓ ఎం గోవిందు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే ఉండగానే ఫోన్ వచ్చిందని ఎంపీపీ సమావేశపు హాల్ నుండి బయటకు వచ్చారు. ఎమ్మెల్యే ప్రసంగించి బయటకు వెళ్తున్న సమయంలో ఎంపీపీ సమావేశపు హాలుకు వచ్చారు. ప్రోటోకాల్ ప్రకారం సమావేశం జరిపించమని ఎండిఓ కు చెప్పిన పట్టించుకోలేదన్నారు. ఏ విషయం ఎంపీపీ దృష్టికి అధికారులు తీసుకురావడం లేదన్నారు. ఇలాగైతే మేము ఎందుకని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో మండలంలో వేరొకరి పెత్తనం చేస్తున్నారన్నారు. అందుకే నిరసన తెలియజేస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఆమెకు ఎం కొత్తూరు సర్పంచ్ వంతు రామలక్ష్మి మద్దతుగా నిలిచి నేలపై కూర్చుని నిరసన తెలిపారు. గత రెండు సమావేశాలు మాదిరిగానే ప్రోటోకాల్ పాటించానని ఎండిఓ తెలిపారు. మండల ఇంజనీరింగ్ అధికారి మురళి పనిచేసిన బిల్లుకు రికార్డు చేయడానికి 10% కమిషన్ ముందే



వసూలు చేస్తున్నారని ఎస్ పైడిపాల ఎంపీటీసీపేర్కొన్నారు. కమిషన్ ఇవ్వని పక్షంలో రికార్డు చేయటం లేదన్నారు. ఇలాగైతే పనులు ఎలా చేస్తామని వాపోయారు. ఎంపీపీ నిరసనతో అర్ధాంతరంగా ఎండిఓ సమావేశం వాయిదా వేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గొల్లుచిన దివాణం, వైస్ ఎంపీపీ సూరెడ్డి సాయి, డిసిసిబి డైరెక్టర్ పులి మధు, మండల వ్యవసాయ సలహా కమిటీ వాసిరెడ్డి భాస్కర్ బాబు, సొసైటీ చైర్మన్ భాస్కర బాబు, ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులుపాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకపోతే పాదయాత్రకు సిద్ధం

కోరుకొండ సెప్టెంబర్ 7(ప్రభాతవార్త) దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి కోరుకొండ గురవుతూనేఉందని, స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన మూడుహామీలు అమలు చేయకపోతే పాదయాత్రకు సిద్ధమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బర్ల బాబురావు అన్నారు. కోరుకొండ కొండ సమీపంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూకోరుకొండమండలంలోఅద్భుతమైన వనరులు వుండి అభివృద్ధికినోచుకోవడం లేదని బర్ల అన్నారు.కోరుకొండ భూములు రిజిస్ట్రేషన్ అవ్వక ఆ భూములుకొనుగోలు అమ్మకాలుజరగక అభివృద్ధిచెందడంలేదన్నారు. ఈ ప్రాంతంలో ఆడపిల్లలకు కట్నకానుకలుగా భూములు ఇవ్వడం అనాదిగా వస్తుందని, భూములకు రిజిస్ట్రేషన్లు అవ్వక,అత్తవారింటి వేధింపులకు ఆడపిల్లలు గురవుతూ, ఆడపిల్లల తల్లిదండ్రులు మానసికంగా కృంగిపోతున్నారని, కానీ నియోజకవర్గంలో ఈరోజు ఎక్కడ చూసినా ఎకరం కోటి రూపాయలు పైన పలుకుతున్న భూములు కోరుకొండ గ్రామానికి వచ్చేటప్పటికి చెల్లని రూపాయి నోటులా భూములు ఉంటున్నాయి అన్నారు. కోరుకొండ గ్రామంలో వెలసినశ్రీలక్ష్మీనరసింహస్వామి వారి స్వయంభు ఆలయం అభివృద్ధి చెంది ఉంటే సుమారుగా 20వేల మందికి ప్రత్యక్షంగాను పరోక్షంగా ఉపాధి ఉండేదని, ఈ ఆలయానికి దగ్గరలో కనుపూరు ఉమామహేశ్వర స్వామి వారు స్వయంభుగా వెలసి ఉన్నారని,అక్కడ ఎలాంటి అభివృద్ధి లేక స్థానికంగా ఉండే ప్రజలకు ఉపాధి లేక వలసలువెళ్లటం జరుగుతుందన్నారు.ఒకే మండలం ఒకే చోట విష్ణుమూర్తి శివుడు స్వయంభులుగా వెలసిన ప్రాంతాన్ని దశాబ్దాలుగా రాజకీయ నాయకులు అధికారులు అభివృద్ధి



చేయకపోవడం కోరుకొండ ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు.ఈ రెండు క్షేత్రాలు అభివృద్ధి చెంది కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్లు అవుతూ ఉంటే కోరుకొండ ప్రజలు సంపన్నులుగా ఉండేవారు అనడంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. ఈ ప్రాంతంలో ఎస్సీ ఎస్టీ బీసీకులాల్ని అభివృద్ధి లోకి తీసుకువస్తే ఆర్థికంగా పరిపుష్టి కలిగి వారు సమాజంలో గౌరవంగా జీవిస్తారనిఅన్నారు. 2019 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా మూడు హామీలు ఇచ్చారని, కోరుకొండ ఆలయం అభివృద్ధి , రెండు రూవ్ వే లు మంజూరు అవుతున్నాయని,కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్లు, కోరుకొండ గ్రామానికి ఫైర్ స్టేషన్ తీసుకువస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తుంది అయినా ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. అందుకే ఎమ్మెల్యే ఇచ్చిన హామీల్లో మూడు హామీలు నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాడతానని, ఈనెల 10,11, 12, తారీకులు మూడు రోజులు పాటు కోరుకొండ బస్టాండ్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దరిలే నిరాహార దీక్షలుమొదలుపెడతానని, స్థానికఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇవ్వకపోతే కోరుకొండ గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రజలకు ఎమ్మెల్యే వైఫల్యాన్ని వివరించడం జరుగుతుందని, రాజానగరం నియోజకవర్గంతెలుగుదేశంపార్టీనాయకుడుబర్ల.బాబురావు తెలియజేశారు.

# శ్రీ బాల గణపతి స్వామికి వెండి ఆభరణాలు సమర్పణ.


మామిడికుదురు. సెప్టెంబర్07 ప్రభాతవార్త : మామిడికుదురు మండలంలోని లూటుకుర్రు గ్రామంలో కొలువుదీరిన శ్రీ బాల గణపతి స్వామి వారికి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా దాతలు బుధవారం వెండి ఆభరణాలను సమర్పించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు చక్రవతి దంపతులు వెండి కిరీటం,లడ్డు, అడబాల గోవిందరాజు రాజరాజేశ్వరి దంపతులు వెండి పాదాలు, పాలూరి నాగబాబు వీర వేణి దంపతులు వెండి హస్తాలను స్వామివారికి సమర్పించారు. వాటిని ఆలయ అర్చకులు పెద్దింటి అనంత పద్మనాభ సత్యనారాయణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అలంకరించారు. అదేవిధంగా దాతలు కుటుంబ సభ్యుల యోగక్షేమాలను ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. స్వామివారికి సమర్పించిన ఈ వెండి ఆభరణాల విలువ



రూ. 2 లక్షలు ఉంటుందని అడబాల తాతకాపు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలకు రహదారులకు కృషి పి ఓ సూరజ్ గనోరే

రంపచోడవరం మారేడుమిల్లి సెప్టెంబర్ 7 ప్రభతవార్త : ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలకు రహదారులు ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, సూరజ్ గనోరే పేర్కొన్నారు, మారేడుమిల్లి మండలం మారుమూల గ్రామాలైన కాకూరు,ఎలివాడ,కొత్త వీధి, గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదని పాములేరు సర్పంచ్, కొంతమంది గిరిజనులు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని దరఖాస్తు సమర్పించడం జరిగిందని అందుకు ప్రాజెక్టు అధికారి స్పందించి కాకూరు రహదారిని ప్రాజెక్టు అధికారి సందర్శించారు, కుట్రవాడ నుండి కాకూరు గ్రామమానికి మధ్యలో ఫారెస్ట్ శాఖ అనుమతి లేక సుమారు 11 కిలోమీటర్లకు గాను రెండు కిలోమీటర్లు ఫారెస్ట్ అనుమతులు వచ్చిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభించడం జరుగుతుందని అదేవిధంగా ఈ రోడ్డు ఏర్పాటు చేయుటకు ఫారెస్ట్ శాఖ అనుమతుల కోసం సంబంధిత అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన తెలిపారు, కాకూరు, ఎలివాడ గ్రామలలో సెల్ టవర్లు మంజూరు అయినవని త్వరలో పనులు ప్రారంభం జరుగుతాయని ఆయన తెలిపారు, కాకూరు గ్రామంలో ప్రాజెక్ట్ అధికారి పాఠశాలను పరిశీలించారు ఈ స్కూల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నది విద్యార్థులకు మెనూ ప్రకారం



ఆహార పదార్థాలు అందజేయాలని ఉపాధ్యాయులను ప్రాజెక్టు అధికారి ఆదేశించారు, కాకూరు గ్రామంలో జిసిసి సబ్ డిపో ఉన్నది లేని ప్రాజెక్ట్ అధికారి అడిగి తెలుసుకున్నారు, మారేడుమిల్లి మండల కేంద్రంలో మారుమూల గ్రామాల నుండి వచ్చే వారికి ఒకరోజు ఉండేందుకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని పాములేరు గ్రామపంచాయతీ సర్పంచ్ సార్ల రమాదేవి, మాజీ సర్పంచ్ సార్ల మంగిరెడ్డి ప్రాజెక్ట్ అధికారి వారికి విన్నవించడం జరిగింది మారేడుమిల్లి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు, మారేడుమిల్లి మండల కేంద్రంలో నూతనముగా నిర్మించిన గిరిజన వర్తక సమూదయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు, ప్రాజెక్ట్ అధికారి వెంట గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జి. డేవిడ్ రాజ్, తాసిల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తాసిల్దార్ బి రాజు, ఎంపీడీవో.వివేక్, పి ఆర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పట్టెం వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీ రాఘవ, వీఆర్వో గోపాలకృష్ణ, సర్పంచ్ సార్ల రమాదేవి, సార్ల మంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్లో ఇంగ్లీష్ క్లబ్


రావులపాలెం, సెప్టెంబర్ 07 ( ప్రభాతవార్త): ఇంగ్లీష్ క్లబ్ ద్వారా ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషలో నైపుణ్యతను పెంపొందించుకోవచ్చునని ప్రిన్సిపాల్ జి జగదీష్ తెలిపారు. బుధవారం రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్లో ఇంగ్లీష్ క్లబ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి స్టీవెన్ బాబు హాజరై ఇంగ్లీష్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషలో పట్టు సాధించడం వలన దేశ విదేశాలలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు, ఇంగ్లీష్ భాషపై పట్టు, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆంగ్లభాషలో విద్యార్థులు నైపుణ్యత ప్రదర్శింపజేసేందుకే స్కూల్లో ఇంగ్లీష్ క్లబ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



వైస్ ప్రిన్సిపాల్ టి.జి అప్పారెడ్డి, డీన్ కేశవరావు, మూర్తి, సుశీల, ఏ.ఓ రాజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరపల్లిలో ధాన్యం కనుగోలులోజరిగిన అవకతవకలపై విచారణ

రావులపాలెం, సెప్టెంబర్ 07 ( ప్రభాతవార్త): రావులపాలెం మండలం దేవరపల్లి రెండవ రైతు భరోసా కేంద్రంలో 2021-22 రబీ సీజన్లో రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు విచారణ నిర్వహించారు. ఆలమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) కాకి నాగేశ్వరరావు విచారణ అధికారిగా హాజరయ్యారు. ఎఫ్.టి.ఓల జారీలో సంబంధం ఉన్నటువంటి రైతులు, వ్యవసాయ సహాయకుడు, మండల వ్యవసాయ అధికారి, గ్రామ రెవిన్యూ అధికారుల సమక్షంలో విచారణ నిర్వహించారు. విచారణ నివేదికను జిల్లా అధికారులకు సమర్పిస్తామని ఏడిఏ తెలిపారు. ఈ అవకతవకలకు సంబంధించి గ్రామ వ్యవసాయ సహాయకుడు (విఏఏ) వలీపై ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ అవకతవకలకు సంబంధించి వివరాల్లోకి వెళితే దేవరపల్లి గ్రామంలో గత రబీ సీజన్లో సుమారు 287.34 ఎకరాల్లో పండించిన ధాన్యాన్ని స్థానిక రెండవ రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులు ఈ క్రాప్ చేయించుకుని ధాన్యం విక్రయించాల్సి ఉంది. అయితే వందల సంఖ్యలో ఉన్న రైతులను కేవలం 37 ఎఫ్టీఓలుగా చూపి గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ వలీ ఆన్ లైన్ లో నమోదు చేసారు. దీంతో ధాన్యం సొమ్ము రూ.1.49 కోట్లు తొలుత 20 మంది ఖాతాల్లో జమ కావడంతో గగ్గోలు రేగింది. ధాన్యం సొమ్ము రాని రైతులు అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో అవకతవకలు బయటపడడంతో, మరొక 17 మంది రైతుల ఖాతాలో వేసిన సొమ్మును నిలుపుదల చేశారు, ప్రభుత్వ ఇళ్లస్థలాలు కేటాయించిన భూములు, కాలువ గట్లు ఇలా సుమారు ఇరవైకి పైగా ఎకరాలలో ఖాళీ స్థలాలలో కూడా పంట పండినట్లు చూపించి నగదు కాజేసినట్లు



భహిరంగంగానే ఆరోపణలు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి వివఏ వలీని సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించారు. అలాగే 20 మంది రైతుల్లో జమ అయిన సొమ్మును ఆర్.ఆర్ యాక్ట్ కింద రికవరీ చేయాలని తహశీల్దార్ సత్యనారాయణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి అధికారులు విచారణ ప్రారంభించారు.

# వడ్డీ గూడెంలో డ్రైనేజీ వ్యవస్థనుసరిచేయండి. బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం రాఘవపురం గ్రామంలో వడ్డీ గూడెం వెళ్లే రహదారిలో డ్రైనేజీ వ్యవస్థనుమెరుగుపరచాలని జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మిలు తెలిపారు. ఆ గ్రామంలో గత 5 సంవత్సరాలుగా గ్రామస్తులు పలు అనారోగ్యాలకు గురై చాలా ఇబ్బందులు పడుతున్నారని దీనిపై సంబంధిత పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు తెలిపినపట్టించుకోవడంలేదని, వారి నిర్లక్ష్యం వల్ల అక్కడప్రజలుఅనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని అన్నారు.ఈ సమస్యను త్వరగాపరిష్కరించాలని ప్రజల తరపున బత్తుల బలరామకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో, బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి,మట్టా వెంకటేశ్వరరావు,దానరి కోటేశ్వరరావు,కవల గాంగారావు,దానరి



రమేష్,బొబ్బిరెడ్డి సూరిబాబు, యేపుగంటి శీను,ప్రగడ శ్రీహరి, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురు పూజోత్సవ వేడుకలు

పి. గన్నవరం సెప్టెంబర్ 7( ప్రభాతవార్త) మండలంలోని నరేంద్రపురం గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వంకా సతీష్ రాజు ఇటీవల ప్రభుత్వం నుండి గురుపూజోత్సవ వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు అమలాపురంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం కలెక్టర్ హిమాన్షు శుక్ల, జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ సతీష్ రాజును సత్కరించు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# హెచ్ఐవి బాధితులకు పోషకాహార కిట్స్ కలెక్టర్ చే వితరణ




అమలాపురం రూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతుల మీదుగా హెచ్ఐవీ బాధిత చిన్నారులకు పోషకాహార వితరణ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమునకు జనకళ్యాణ్ సంస్థ వ్యవస్థాపకులు బి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. 2021 డిసెంబర్ నుండి హారిక దేవేందర్ దంపతులు ప్రారంభించిన పోషకాహార వితరణ కార్యక్రమం సామాజిక సేవకురాలు జల్లి సుజాత గారి గృహమునందు మొదటగా ప్రారంభించారు. అనుబంధంగా కోనసీమ వికలాంగుల సంక్షేమ సేవా సంఘం గౌరవ అభ్యర్థులు, వైయస్సార్సీపి నాయకులు వంటెద్దు వెంకయ్య నాయుడు స్వచ్ఛందంగా చేయూత నివ్వడం 45 మంది పిల్లలకు ఒక సంవత్సరం పాటు వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వంటేద్దు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ అమలాపురం డివిజన్ స్థాయిలో సుమారు 80 మంది వరకు హెచ్ఐవీ - బాధిత పిల్లలు పోషకాహారం అవసరం అయి ఉన్నది అని వారికి తప్పనిసరిగా పోషకాహారం అందించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లాకలెక్టరు హిమాన్షు శుక్ల బాధిత పిల్లలకు కేక్ కట్ చేసి బాధితులకు అందించటం జరిగింది. కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు జనకళ్యాణ్ సంస్థ మరియు వెంకయ్య నాయుడుని, సుజాత లను అభినందించడం జరిగింది. దానికి తోడు ప్రభుత్వపరంగా సాధ్యా-సాధ్యాలను పరిశీలించి హెచ్ఐవి పిల్లలకు అండగా వుండడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపి బాధితులకు పోషకాహార- కిట్లను అందజేశారు. ఈ సమావేశలో జనకళ్యాణ్ ప్రాజెక్ట్ మేనేజర్ జి. శ్రీను, దాతలు రిషి,ప్రసాద్, శేఖర్ మరియు అదనపు జిల్లా విద్యాధికారి డాక్టర్ భరతలక్ష్మి, డి ఆర్ ఓ సత్తిబాబు , సామాజిక సేవకురాలు జల్లి సుజాత, ఎం ఎస్ ఆర్ కిషోర్ , జన కళ్యాణ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే పర్వత



శంఖవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : మహిళల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారిద్ర రేఖకు దిగువనున్న ప్రతి కుటుంబానికి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ అందించడం జరుగుతుందని దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామంలో గల శ్రీ శివ సూర్య గ్యాస్ ఏజెన్సీస్ ద్వారా నూతనంగా మంజూరైన ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ కట్టెల పొయ్యిలపై వంటలు చేయడం ద్వారా మహిళలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని మహిళల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తుందని వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు నాయుడు రాజా మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ కావాలని ఫోన్ చేసిన తక్షణం గ్యాస్ డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు నూతనంగా మంజూరైన గ్యాస్ కనెక్షన్ మహిళలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం కో ఆప్షన్ సభ్యులు గాబుకృష్ణ , వైస్ సర్పంచ్ గౌతు నాగు గౌతు అర్జుబాబు , కొప్పిశెట్టి బాబులు ఎంపీటీసీలు చప్పా రాంబాబు, జీలకర్ర విష్ణు , చల్లా సత్య ప్రసాద్ వార్డు మెంబర్లు, జీలకర్ర లక్ష్మణరావు, ఎద్దు కామయ్యమ్మ, దడాల బాబ్జి, రామిశెట్టి వీరబాబు, అడప సత్తిబాబు , వెలగ బుల్లి పాపారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,. అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రావులపాలెం - జొన్నాడ గౌతమి బ్రిడ్జిపై ప్రమాదాలు పరంపర



రావులపాలెం, సెప్టెంబర్ 7,( ప్రభాత వార్త) : ప్రమాదాలకు నిలయంగా రావులపాలెం - జొన్నాడ గౌతమి గోదావరి కొత్త బ్రిడ్జి మారింది, బుధవారం మరొక ప్రమాదం చోటుచేసుకుంది, బ్రిడ్జి సైడ్ వాల్ ను మోటార్ సైకిల్ ఢీకొట్టిన ఘటనలో ఒక వ్యక్తి నదిలోకి ఎగిరి పడ్డాడు. అయితే మధ్యలో బ్రిడ్జి స్థంభం పిల్లర్ పై పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే రాజమహేంద్రవరంలోని ఒక సంస్థలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న రావులపాలానికి చెందిన చిర్రా ప్రదీప్ కుమార్ డ్యూటీ ముగించుకుని మోటార్ సైకిల్ పై రావులపాలెం వస్తుండగా జొన్నాడ-రావులపాలెం బ్రిడ్జిపై 20వ స్థంభం వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి రాంగ్ రూట్లోకి వెళ్ళి బ్రిడ్జి రక్షణ గోడను ఢీకొట్టాడు. మోటార్ సైకిల్ బ్రిడ్జిపై ఉండిపోగా అతను ఎగిరి నదిలోకి పడిపోతూ మధ్యలో బ్రిడ్జి స్థంభం పిల్లర్ ప్లాట్ ఫాం మీద పడ్డాడు. తలకు హెల్మెట్ ధరించడంతో తలకు గాయాలు కాలేదు. అయితే కాళ్ళకు నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు, హైవే సిబ్బంది అక్కడికి చేరుకుని తాళ్ళతో కట్టి క్రేన్ సాయంతో అతనిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు.

# పొట్టిలంకలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో తోటబడి



అయినవిల్లి, సెప్టెంబర్ 7 ( ప్రభాత వార్త ) : అంబేద్కర్ కోనసీమ జిల్లా పొట్టిలంక గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కొబ్బరి యాజమాన్య పద్ధతులపై బుధవారం తోటబడి కార్యక్రమం ఏర్పాటు చేసారు. కొబ్బరి విత్తనపు కాయ ఎంపిక , నారుమడి తయారుచేయడం, మొక్కల ఎంపిక, నాటు విధానం, పల్లాలు చేయుటవలన ఉపయోగాలు మరియు ఎరువుల యాజమాన్యం పై రైతులతో కలిసి ఉద్యాన శాఖ అధికారిని యం.బబిత చర్చించారు. విత్తనమునకు మంచి లక్షణాలు కలిగిన కొబ్బరికాయలను ఎంపిక చేసిన తల్లి చెట్లనుండి సేకరించాలని ఆమె రైతులకు సూచించారు. తల్లి చెట్లకు మంచి దిగుబడి ( సంవత్సరానికి ) సగటున 100 కాయలు కలిగిన లక్షణాలు ఉండాలన్నారు. కాయ నాణ్యత ( ఎండు కొబ్బరి కాయకు ) 150 గ్రామాలు ఉండాలని తెలిపారు.తల్లి చెట్ల ఆరోగ్యంగా ఉండి, నిలకడగా అధిక దిగుబడి ఇచ్చి 15-40 సంవత్సరాల వయస్సు ఉండాలని, అటువంటి విత్తనాలను ఎంపిక చేసుకోవాలని బబిత రైతులకు అవగాహన కల్పించారు.ఏప్రిల్ - మే మాసంలో చెట్లపై పూర్తిగా భాగ తయారు అయిన 12 నెలల వయసున్న కాయలను మాత్రమే విత్తనమునకు సేకరించాలని తెలిపారు.వీటిని 20 రోజులు నీడలో ఆరబెట్టి జూన్ మాసంలో నారుమడిలో నాటుకోవాలన్నారు.నారుమడి తయారీకి వరుసకు మధ్య 30 సెంటీమీటర్ల వరుసలో 2 కాయల మధ్య 10 - 15 సెంటీమీటర్ల దూరంలో నాటి తరువాత తేమ ఆరకుండా తరచూ నీరు పెట్టాలన్నారు. కలుపు , పురుగులు , తెగుళ్లను మంచి సస్యరక్షణ చర్యలు చేపట్టి నివారించాలని తెలిపారు. సాధారణంగా విత్తనం నాటిన 2 నెలలో 60 - 75 శాతం మొలకెత్తుతుందని తెలిపారు.కొబ్బరిలో మంచి దిగుబడి నిలకడగా పొందాలంటే నాణ్యమైన మొక్కలను ఎంపిక చేసుకొని నాటుకోవాలని సూచించారు. నారుమడిలో మొలక వచ్చిన ఎక్కువ ఆకులు కల్గి, మొదలు లావుగా సుమారు 10 - 11 సెంటీమీటర్ల ఉండి ఆకులు త్వరగా విచ్చుకొనే లక్షణాలు గల మొక్కలను , ఏటువంటి చీడ పీడలు లేనివి ఎంచుకోవాలని తెలిపారు. ఒకటి నుండి ఒకటిన్నర వయసు గల మొక్కలను మాత్రమే నాటుకోవాలని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా జూన్ నుండి ఆగస్ట్ నెలలో మొక్కకి 8 మీటరు దూరంలో 1లి1లి1 మీటరు గోతులో 25 కేజీల పశువుల పెంట, 100 గ్రాముల సూపరు ( పి ఎస్ ఎస్ పి ) వేసి ఏకరాకు 60 మొక్కలు వచ్చేలా నాటుకుని పల్చగా నీరు పెట్టుకోవాలన్నారు. సక్రమమైన పద్ధతిలో పల్లాలు చేసుకొని ఎరువులు వేసుకొనుట వలన అవి నెలలో ఇంకి వేర్లు గ్రహించడానికి వీలుపడుతుందని తెలిపారు. ఎరువులు 2 దఫాలుగా జూన్ - జూలై మరియు సెప్టెంబర్ - అక్టోబర్ మాసాలలో చెట్టు కాండంకు 3 అడుగుల దూరంలో గాడి తీసి ఎరువులు జల్లి మట్టికప్పి నీరు పెట్టాలని ఆమె రైతులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో చెట్లకు పల్లాలు కొట్టుకొనే విధానం , ఎరువుల యాజమాన్య పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించిన పిమ్మట రైతుల సందేహాలను ఉద్యాన అధికారిని బబిత నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు అర్చన , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచుల్లో ప్రయాణికులు



కోరుకొండ సెప్టెంబరు 7 (ప్రభాతవార్త) కోరుకొండ మండలం కోరుకొండ ప్రధాన కేంద్రం నుండి శ్రీరంగపట్నం వెళ్లే రహదారినిఆనుకొని విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ నిర్మించి ఉంది. దాని కారణంగా పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు పొంచిఉన్నాయి. ట్రాన్స్ఫార్మర్ నిర్మాణం రోడ్డు బెర్మ్ దాటి రోడ్డు పైకి రావడం వల్ల వైపు నుండి వెళ్లే వాహనాలు ఒక్కసారిగా ఆ ప్రదేశంలో రైట్ కి తిరిగి వెళుతున్నారు. దానితో వెనక నుండి వచ్చేవారు, అటు నుండి వచ్చే వాహనాలు ఎదురు బదురై పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో ఈ ప్రాంతంలో పలు ప్రమాదాలు జరిగి మరణించిన సంఘటనలు ఉన్నాయి. దీనిపై సంబంధిత ట్రాన్స్కో అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, పర్యవేక్షించి సమస్య పరిష్కార దిశగా కృషిచేయాలనిప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రజలకు ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా అందేలా చూడాలి

## ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



గండేపల్లి సెప్టెంబర్ 7, ( ప్రభాతవార్త): ప్రజలకు ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా అందేలా చూడాలని అధికారులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సూచించారు.గండేపల్లిలో మండలాధ్యక్షులు చలగళ్ళ దొరబాబు అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. ముందుగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పరంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ మండలంలోని అధికారులు ఏ విధమైన విభేదాలకు తావివ్వకుండా సక్రమమైన రీతిలో మండల అధికారులు పని చేస్తారన్నారు. ఈరోజు ప్రపంచ ఎయిర్ పొల్యూషన్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధి హామీ పథకంలో ఇస్తున్న మొక్కలు నాటి ప్రతివారు పర్యావరణాన్ని కాపాడాలన్నారు. అదేవిధంగా మల్లేపల్లి, తాళ్లూరు, మురారి గ్రామంలో డిజిటల్ లైబ్రరీలో ఆయా గ్రామ హైస్కూల్లో ఏర్పాటు చేసుకుంటే విద్యార్థులకు గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా హార్టికల్చర్ ద్వారా రైతులు 200 మంది సభ్యులుగా ఏర్పడి షెడ్యూల్ను నిర్మించుకుంటే ఒక్కోషెడ్డు కు సుమారు 15 లక్షలు వస్తుందని అవి సక్రమంగా సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పరిమి మంగతాయారు బాబు, తాసిల్దార్ చిన్నారావు , ఎంపీడీవో బి. కె .ఎస్. ఎస్. వెంకటరమణ, మండల ఉపాధ్యక్షురాలు బిట్రా వెంకటలక్ష్మి, మండలం ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరేడుమిల్లి మండలం లో గడప గడపనా

## మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే ధనలక్ష్మి



రంపచోడవరం సెప్టెంబర్ 7 ప్రభాత వార్త : మరేడుమిల్లి మండలం లో గడప గడపను తాకి మీకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో పలానా సంక్షేమ పథకాలను అందచేసాము అని సగర్వంగా తలెత్తుకొని ప్రజలకు చెప్పుకునే మహా అవకాశం అని అలానే ప్రజా సమశ్యలను సహితం తెలుసుకుని వాటికి పరిష్కారం చేసి చూపే సదావకాశం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులకు లభించింది అనటంలో ఏటువంటి సందేహం లేదు ఎమ్మెల్యే ధనలక్ష్మి అన్నారు. ఈ లాంటి అవకాశాన్ని ఒక గొప్ప ప్రజా ప్రతినిధిగా రెండు చేతులా ఓడిసి పట్టుకుని తన రంపచోడవరం నియోజకవర్గంలో సందర్శించిన ప్రతీ గ్రామం ప్రతీ వార్డులో అందుబాటులో ఉన్న ప్రతీ ఒక్క ప్రజానీకాన్ని గడప గడపని కలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారికి ఉన్న సమశ్యలను తెలుసుకుని గ్రామంలో ఎన్నాళ్ళ నుంచో తిష్ట వేసి ఉన్న సమస్యలును సహితం పరిష్కరించేందుకు కృషి చేస్తు ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకుంటున్న ఎమ్మెల్యే ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఎంపీపీలు జడ్పీటీసీలు వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు, సర్పంచులు మండల కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు %డ%డైరెక్టర్లు కో ఆప్షన్ మెంబర్లు ప్రజా ప్రతినిదులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విలీనా మండలాల్లో అందని ద్రాక్షలా వైద్యం!!

## - పిఓతో జర్నలిస్టు లు సమావేశం



చింతూరు ప్రభాతవార్త సెప్టెంబరు:7 :మెరుగైన వైద్యం కోసం బుధవారంనాడు చింతూరు ఐటిడిఏ కార్యాలయం లొ ప్రాజెక్టు అధికారి రామశేషుతో విలీన మండలాల జర్నలిస్టులు అంతా కలసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా విలీనా మండలాలో జులై ఆగష్టు ప్రస్తుతం నడుస్తున్న సెప్టెంబరు నెలలొ చింతూరు మరియు సి.హెచ్.సి కూనవరం పరిసరాల్లోని ప్రజలు విషజ్వరాల భారినపడి తివ్రా ఇబ్బందులకు గురౌతున్నారని సరైన వైద్యం సరైన సమయంలో అందక భద్రాచలం ఏరియా ఆసుపత్రి లో మరియు ప్రవేటు వైద్యశాలకు తరలి వెల్లి అక్కడ రొగులు వైద్యం చేయుంచు కోవలసిన పరిస్థితి నెలకోంటుందన్నరు. సామన్యులు నిరుపెదల గిరిజనులు వైద్య ఖర్చుల కోసం అదికంగా పీజులు చెల్లించుకోలేక తివ్రా ఇబ్బందులు పడుచున్నారని తెలిపారు.అందకు ప్రధాన కారణంగా డాక్టర్లు కొరత తొపాటు డెంగ్యూ మరియు ఇతర విషజ్వరాల బారిన పడినప్పుడు సత్వరమే రోగికి వైద్యపరిక్షలు నిర్ధారణ చేయుటకు డెంగ్యూ కిట్లు ఇతర పరికరాల కొరత వుండటంతో సరైన సమయానికి వైద్యం అందక పలువురు మృత్యవాత పడినట్లు తెలిపారు.దాంతో స్పందించిన పిఓ రామశెషు మాట్లాడుతూ విలీనా మండలాల్లొ వున్న వైద్యాశాలలకు అవసరమైన ఖాళీగా వున్నా పోస్టులలొ వైద్యాధికారులను నియమించేలా జిల్లా కలెక్టరు వారి దృష్టిలో పెట్టామని అదే విధంగా వైద్య విధానపరిషత్ స్టెట్ జాయింట్ కమిషన్ వారు నేడు విలీనా మండలాలలొ సందర్శనలొ భాగంగా వస్తున్నారని వారికి ఇక్కడ వున్న ప్రధాన సమస్యలైన మందులు కిట్లు డాక్టర్ల కొరతను పరిష్కరించేలా వారికి తెలియ చేస్తానన్నారు. త్వరలోనే వైద్యులు కొరతను పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నరు. డిప్యూటీ డియం హెచ్ ఒ పుల్లయ్య మాట్లాడుతూ వ్యాది నిర్ధారణకు కావలసిన పరికరాలను,వైద్యలను అన్ని వైద్యశాలలలొ అందుబాటులొ వుండేలా ఏర్పాటు చేస్తామన్నరు. ఫ్రైడె డ్రై డే గా గ్రామపంచాయతి లొ హలో ఆపరేషన్ జరిగే విదంగా మరియు ప్రజలకు దొమ లార్వపై అవగాహన కల్పించి దోమల వలన కలిగే ప్రాణాంతక వ్యాదులపట్ల ప్రజలకు అవగాహన కల్పించేలా నిర్ణయాలు తిసుకుంటామని తెలియచేసారు.ఈ సమావేశం జాని సౌకత్ విజయ్ చంటి నర్సింహరావు సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు

# ఆత్రేయపురం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



ఆత్రేయపురం, సెప్టెంబర్ 7( ప్రభాతవార్త) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాలలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిందిగా మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ అధికారులకు పిలుపునిచ్చారు. ఆమె బుధవారంఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో ఎంపీడీవో నాతి బుజ్జితో కలిసి అభివృద్ధి కార్యక్రమాల నిర్మా నిర్మాణ పనుల తీరుతనులను పరిశీలించారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏటిగట్టుపై గ్రావెల్ రోడ్డు మరియు ర్యాంపుల నిర్మాణం గ్రామంలో డ్రైనేజీల నిర్మాణం తదితర పనులు స్థానిక నాయకులు సిబ్బందితో కలిసి పరిశీలించారు. గ్రామంలో అభివృద్ధి పనులనుజిల్లా పరిషత్,మండల పరిషత్, గ్రామపంచాయతీ మరియు వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిధులతో చేపడుతున్నట్లు సర్పంచ్ పోచి రాజు బాబురావు దంపతులు తెలియజేశారు. అలాగే వాడపల్లి గ్రామం మరియు ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ విప్,పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీరరాఘవులు, రాజకుమార్, సురేష్,ఏపుగంటి సూరిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆగా వాడపల్లి ఎస్సీ పేట కు రోడ్డు నిర్మాణం పట్ల స్థానిక దళితులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాడపల్లి ఎస్సీ పేటకు వెళ్లడానికి రోడ్డు సక్రమంగా లేక వర్షాకాలంలో ఎన్నో ఇబ్బందులు అవస్థలు పడుతున్నట్లు స్థానిక దళితులు తెలియజేశారు. గ్రామస్తులు అధికారుల చుట్టూ తిరగని రోజంటూ లేదని చివరికి కలెక్టరేట్లో సైతం ధర్నా నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కాగా వాడపల్లి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు ల సహాయ సహకారాలతో గ్రావెల్ రోడ్ నిర్మాణం సీసీ రోడ్డు ర్యాంపు నిర్మించుకోవడం జరిగిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఇందు గుల సూరిబాబు కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. వాడపల్లి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఆత్రేయపురం ఎంపీపీ కుండ అన్నపూర్ణ అధికారులు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps